జన్మతః పౌరసత్వం రద్దుపై
## న్యాయపోరు
**22 అమెరికా రాష్ట్రాల దావా**

**అక్రమ వలసదారులపై ట్రంప్ మరిన్ని కఠిన ఆదేశాలు**

**స్కూళ్లు, చర్చ్‌లలో ఉన్నా అరెస్టు చేయొచ్చంటూ ఉత్తర్వులు**



› 7


# నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA




పట్టాలపై వెంటాడిన
## మృత్యువు
**మహారాష్ట్రలో రైలుప్రమాదం 12 మంది దుర్మరణం**

**పుష్పక్ రైల్లో నిప్పురవ్వలు**

**భయంతో పక్క ట్రాక్‌పైకి దూకిన ప్రయాణికులు** › 7

**ఢీకొన్న కర్ణాటక ఎక్స్‌ప్రెస్**


గురువారం THURSDAY 23.1.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 208 ॥ వెల (Price) రూ.6.50 | నవమి

గురువారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-06. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: నవమి సాయంత్రం 5-38 వరకు. నక్షత్రం: విశాఖ తెల్లవారుజామున 5-09 వరకు. వర్జ్యం: ఉదయం 8-45 నుంచి ఉదయం 10-32 వరకు. రాహుకాలం: పగలు 1-52 నుంచి పగలు 3-16 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-35 నుంచి ఉదయం 11-20 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-05 నుంచి పగలు 3-50 వరకు. అమృతకాలం: రాత్రి 7-23 నుంచి రాత్రి 9-09 వరకు. శ్రవణా కార్తె.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




జనగామ జిల్లా వడ్లకొండలో జరిగిన గ్రామసభలో పథకాలకు అనర్హులను ఎంపిక చేయడంపై పేదల తరపున ప్రశ్నించినందుకు ఓ యువకుడిపై దాడిచేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ గ్రామసభలో అర్హులైన తమ పేర్లు జాబితాలో ఎందుకు లేవంటూ ఎంపీడీవో శశికళను నిలదీస్తున్న సుందరయ్య కాలనీ వాసులు

# సంగ్రామ సభలు!

## సర్కార్‌పై తిరగబడుతున్న పల్లెలు

ఏ గ్రామంలో చూసినా నిరసనలు, నిలదీతలు

రాష్ట్రవ్యాప్తంగా రెండోరోజూ ఉద్రిక్త వాతావరణం

కాంగ్రెస్ గ్యారెంటీల గారడీపై అంతటా గరంగరం

అనర్హులతోనిండిన జాబితాలను చించివేసిన జనం

ఖమ్మం జిల్లాలో గ్రామసభ టెంట్ కూల్చిన ప్రజలు

కూసుమంచి మండలంలో అధికారుల నిర్బంధం

పలుచోట్ల ఇండ్ల అర్జీలకు రూ.500 చొప్పున వసూలు

ఇల్లు రాలేదని సెల్‌టవర్ ఎక్కిన పారిశుద్ధ్య కార్మికుడు

ప్రశ్నిస్తున్న ప్రజలు.. తలపట్టుకుంటున్న అధికారులు

సమాధానం చెప్పలేక మధ్యలోనే సభల ముగింపు



ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుండ్రాతిమడుగులో ప్రజల ఆగ్రహానికి కూలిన గ్రామసభ టెంట్

హైదరాబాద్, జనవరి 22 (నమస్తేతెలంగాణ) : బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక మొండిచెయ్యి చూపిన కాంగ్రెస్‌పై ప్రజల్లో ఆగ్రహం వెల్లువెత్తుతూనే ఉన్నది. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం సైతం గ్రామసభలు రణరంగంగా మారాయి. పలుచోట్ల ఆగ్రహం పట్టలేక కాంగ్రెస్ నాయకులను ప్రజలు కొట్టేదాకా వచ్చింది. ఆయా గ్రామాల్లో ఎదురైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక అధికారులు, ప్రజాప్రతినిధులు తలలు పట్టుకున్నారు. పలుచోట్ల సర్వే సరిగా లేదని, అవకతవకలు జరిగాయని › 2వ పేజీలో

## మంత్రుల నిలదీత

- ముంపు సమస్యపై ఉత్తమ్, పొన్నంను నిలదీసిన నారాయణపూర్ మహిళలు
- కరీంనగర్ పర్యటనలో చేదు అనుభవం
- నారాయణపేటలో బస్సులు ఆపట్లేదని మంత్రి దామోదరకు మహిళల మొర

## ఎమ్మెల్యేల అడ్డగింత

- గ్రామసభల్లో నిరసన సెగలు
- రుణమాఫీపై నర్సంపేట ఎమ్మెల్యేను ప్రశ్నించిన రైతు.. దొంతి చిందులు
- అన్యాయం జరిగిందని కారేపల్లిలో కాంగ్రెస్ నేతను కొట్టిన నిరుపేద › 2
- అనంతారంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌ను తరిమిన జనం

## దరఖాస్తులు ఎన్నిసార్లు ఇయ్యాలె?

రేషన్‌కార్డులకు ఇచ్చిన అప్లికేషన్లు ఏమైనయ్?

దరఖాస్తు పెట్టినప్పుడల్లా ప్రజలపై ఆర్థికభారం

రుణమాఫీపై శ్వేతపత్రం విడుదలచేయాలి

రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదు



గ్రామసభలకు ముఖ్యమంత్రి రావాలి

ఎగవేతలు, కోతలు, మోసం రేవంత్ నైజం

ఇండ్లు కూల్చుడే తప్ప ఒక్కటీ కట్టలేదు

సిద్దిపేట జిల్లా గాడిచర్లపల్లి గ్రామసభలో మాజీ మంత్రి హరీశ్‌రావు › 10

# రైతు ఆత్మహత్యలన్నీ సర్కారు హత్యలే

## అన్నదాత క్షేమం కోసమే అధ్యయన కమిటీ: కేటీఆర్



బుధవారం రైతు అధ్యయన కమిటీ తొలి సమావేశం తర్వాత చైర్మన్ నిరంజన్‌రెడ్డి, సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**సర్కారు అనాలోచిత నిర్ణయాలతోనే సంక్షోభం**

**అధ్యయన కమిటీ వెనుక రాజకీయం లేదు**

**రేపట్నుంచి రాష్ట్రమంతటా కమిటీ పర్యటన**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచే ప్రారంభం**

**ఏడాదిలో ఏం జరిగింది.. ఏం చేస్తే బాగుంటదో రైతులను అడిగి సమస్యలు తెలుసుకుంటం**


**రైతుల్లో భరోసా నింపేందుకు ప్రయత్నిస్తం**

**నివేదికను కేసీఆర్‌తోపాటు ప్రభుత్వానికీ ఇస్తం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి**

**నిరంజన్‌రెడ్డి నివాసంలో కమిటీ తొలి భేటీ**

హైదరాబాద్, జనవరి 22 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగా 13 నెలల్లో 400 మందికిపైగా రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారని, రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేయకపోవడం, రైతుభరోసా ఇవ్వకపోవడం వల్ల › 11వ పేజీలో



## 28న రైతు ధర్నా

**నల్లగొండలో బీఆర్ఎస్ నిరసనకు హైకోర్టు అనుమతి**

**ఉత్తర్వులు జారీ చేయాలని పోలీసులకు ఆదేశం** › 10

తెలంగాణ రైతుల కోసమే
# కాళేశ్వరం



**దశాబ్దాల సాగునీటి డిమాండ్లను తీర్చడమే లక్ష్యం**

**తుమ్మిడిహెట్టి వద్ద నీటిలభ్యత లేకపోవడంతోపాటు అంతర్రాష్ట్ర వివాదాల నేపథ్యంలోనే ప్రాజెక్టు రీడిజైన్**

**మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుల మేరకే నిర్మాణం**

**కాళేశ్వరం ప్రాజెక్టును తప్పక పునరుద్ధరించాల్సిందే**

**జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వీ ప్రకాశ్**

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట హాజరై వివరణ**

> తుమ్మిడిహెట్టి వద్ద తగినంత నీటిలభ్యత లేకపోవడం, పర్యావరణ అనుమతులు అంత సులువుకాకపోవడం వల్లే తెలంగాణ సర్కారు ప్రాజెక్టును రీడిజైన్ చేసి కాళేశ్వరాన్ని నిర్మించింది.
> – వీ ప్రకాశ్

హైదరాబాద్, జనవరి 22 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి పాలనలో ఎదుర్కొన్న ఇబ్బందులు, మరోవైపు తెలంగాణ రైతాంగం డిమాండ్లు, సాంకేతిక సమస్యల నేపథ్యంలోనే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును రీడిజైన్ చేసి కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టాల్సి వచ్చిందని తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, నీటిరంగ నిపుణుడు వీ ప్రకాశ్ ఉద్ఘాటించారు. ప్రాజెక్టును తప్పక పునరుద్ధరించాల్సిందేనని, ఆ అవకాశమూ ఉన్నదని ఘంటాపథంగా తెలిపారు. ఈ మేరకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ ఎదుట నివేదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్కే భవన్‌లో బుధవారం జరిగిన విచారణకు వీ ప్రకాశ్ హాజరయ్యారు. ప్రాజెక్టుకు సంబంధించి పలు అంశాలపై ఇప్పటికే అఫిడవిట్ దాఖలు చేసిన వీ ప్రకాశ్‌ను జస్టిస్ ఘోష్ విచారించారు. ప్రాజెక్టును రీడిజైన్ ఎందుకు చేయాల్సి వచ్చింది? మేడిగడ్డకు ఎందుకు మార్చారు? తదితర › 12వ పేజీలో

శ్రీశైలం ఆశలు
# ఆవిరి!

**కృష్ణా జలాలపై మేల్కొనని సర్కారు**

**ఏపీకి అనుకూలంగా ఆపరేషన్ ప్రొటోకాల్**

**శ్రీశైలం ఎండీడీఎల్ 854గా నిర్ణయించేందుకు పొరుగురాష్ట్రం పావులు**

**ఏడాదిపొడవునా పోతిరెడ్డిపాడు జలాల కోసమేనంటున్న నిపుణులు**

హైదరాబాద్, జనవరి22 (నమస్తే తెలంగాణ): 'ఇటేపు రమ్మంటే ఇల్లంత నాదే' అన్న చందంగా ఉన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తీరు. ఇప్పటికే చెన్నైకి తాగునీటి పేరిట జలవిద్యుత్తు ప్రాజెక్టు శ్రీశైలం డ్యామ్‌కు కన్నం పెట్టింది. ఇష్టారాజ్యంగా కృష్ణా జలాలను పెన్నా బేసిన్‌కు మళ్లిస్తున్నది. అక్కడితో ఆగకుండా తాజాగా ఆ జలవిద్యుత్తు ప్రాజెక్టు నుంచే విద్యుత్తు ఉత్పత్తి చేపట్టకుండా మోకాలడ్డుతున్నది. ఎండీడీఎల్‌నే మార్చాలని పట్టుబడుతున్నది. ఆ దిశగా గుట్టుగా పావులు › 12వ పేజీలో



## చలపతిని పట్టించిన సెల్ఫీ


**భార్య అరుణతో ఫొటో దిగిన మావోయిస్టు అగ్రనేత** › 7

**దాని ఆధారంగానే పోలీసులు జాడ కనుగొన్నట్టు సమాచారం**

**16కు చేరిన ఎన్‌కౌంటర్ మృతులు**

## ఆర్టీసీలో సమ్మె సైరన్

**27న కార్మికసంఘాల నోటీసు** › 8



ముక్కలుగా నరికి..

భార్యను అమానుషంగా కడతేర్చిన కిరాతకుడు



# కుక్కర్‌లో ఉడికించి!

హైదరాబాద్‌లో ఒళ్లు జలదరించే ఘటన

అనుమానం పెనుభూతమై కర్కశంగా హత్య

మీర్‌పేట చెరువులో పడేశాడని అనుమానం

భార్య కనిపించడం లేదని అమాయకత్వం

దృశ్యం సినిమాలోలా దొరకకుండా స్కెచ్

హైదరాబాద్ సిటీబ్యూరో/బడంగ్‌పేట, జనవరి 22 (నమస్తే తెలంగాణ): అనుమానంతో భార్యను అత్యంత కిరాతకంగా చంపి, ఆమె శరీరభాగాలను దొరకకుండా చేసి చెరువులో పడేసిన అమానుష ఘటన హైదరాబాద్ మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా › 12వ పేజీలో



40 ఏండ్ల ఉపాధి.. నిమిషంలో నేలమట్టం

హైదరాబాద్‌లోని చింతల్ బస్తీలో బుధవారం నిర్మాణాలను కూల్చివేస్తున్న జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు

## దానం.. అప్రధానం!

- నాగేందర్ మాటల్ని ఖాతరు చేయని అధికారులు
- కనీసం బస్తీ పేదలకు భరోసా ఇవ్వలేని దుస్థితి › 13
- మొన్న బంజారాహిల్స్‌లో.. నిన్న చింతల్‌బస్తీలో..
- ఎమ్మెల్యే మాట్లాడుతుండగానే కూల్చివేతలు పూర్తి

## పరీక్ష ఫీజు 520.. ఫైన్ 2,500



**సర్కారు పాపం.. విద్యార్థులకు శాపం**

**ఇంటర్ విద్యార్థులపై పెనుభారం** › 13

**మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ కాలేజీలకు ఆలస్యంగా అనుమతులు.. ఫలితంగా ఫైన్‌తో ఫీజు కట్టాల్సిన పరిస్థితి**